OFF ON

# లెక్క తేలుద్దాం!

## ఎక్కడకు రమ్మంటారో చెప్పండి

## ప్రగతిభవన్‌కా? ఫామ్‌హౌస్‌కా?

- గౌరవప్రదమైన భాషలో మాట్లాడతానంటేనే చర్చకు వస్తా
- సీఎం కేసీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే
- మోదీని తిట్టేందుకేనా అసెంబ్లీ?
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్
- కాంగ్రెస్‌తో దోస్తీ కోసమే మన్మోహన్, ఇందిరాగాంధీపై పొగడ్తలని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** అసెంబ్లీ వేదికగా సీఎం కేసీఆర్ చెప్పిన లెక్కలన్నీ అబద్ధాలేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. ఆ లెక్కలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ఏ వేదికగా చర్చిద్దామో చెప్పాలని సవాల్ విసిరారు. దేశ ఆర్థిక పరిస్థితులపై ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. సోమవారం న్యూఢిల్లీలోని తన నివాసంలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. దేశ ఆర్థిక పరిస్థితులు, జీడీపీపై అసత్యాలు, అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్న కేసీఆర్ వాస్తవ పరిస్థితులపై చర్చించేందుకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. గౌరవప్రదమైన భాషలో మాట్లాడతానంటేనే చర్చకు వస్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రగతిభవన్, ఫామ్‌హౌజ్, ప్రెస్‌క్లబ్, అసెంబ్లీ ముందున్న అమరవీరుల స్థూపం ఎక్కడైనా తాను సిద్ధమేనన్నారు. రాష్ట్రం కోసం కల్వకుంట్ల కుటుంబం ఏం చేసిందో చెప్పుకోకుండా అసెంబ్లీని బీజేపీని, మోడీని తిట్టేందుకు వేదికగా, ఓ పొలిటికల్ సమావేశంగా మార్చుకున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లడమే ఏకైక టార్గెట్‌గా సమావేశాలు నిర్వహించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి, కల్వకుంట్ల కుటుంబానికి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం, బీజేపీని ప్రజలు ఆదరిస్తుండటాన్ని కేసీఆర్ తట్టుకోలేక పోతున్నారనే విషయం ఆయన మాటల్లోని నిరాశ, నిస్పృహ, నిర్వేదం ద్వారా స్పష్టమవుతోందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శాసన మండలిలో కాంగ్రెస్‌ను లేకుండా చేసిన కేసీఆర్, శాసనసభలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించకుండా తన పార్టీలోకి లాక్కున్నారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ సర్కారును, ఇందిరాగాంధీ పాలనను పొగుడుతూ వ్యాఖ్యలు చేయడమే ఆయన కాంగ్రెస్‌తో జతకట్టే ఆలోచనలో ఉన్నారనడానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. యూపీఏహయాంలో దేశం అవినీతి కోరల్లో చిక్కుకుపోతే, ఆ పాలనను ప్రశంసిస్తూ కేసీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. మన్మోహన్ సింగ్ పాలనలో 11వ ఆర్థికశక్తిగా ఉన్న భారత్.. మోడీ వచ్చాక 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం కేసీఆర్‌కు కనిపించడం లేదా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

### జమ్ము కశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగం

విభజనం చట్టంలో ఉన్నంతమాత్రాన అన్నీ అమలు కావని, రాజ్యాంగం ప్రకారమే కేంద్రం నడుచుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్‌లో ఇన్నాళ్లూ ఆర్టికల్ 370ని అడ్డంపెట్టుకుని జిన్నా రాజ్యాంగాన్ని అమలు చేశారన్న ఆయన, కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని తొలగించి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. దేశమంతా నియోజకవర్గాల పునర్విభజన జరిగినపుడు, జమ్మూకశ్మీర్‌లో జరగలేదని, అందుకే ప్రస్తుతం అక్కడ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతోందని వెల్లడించారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అమలయ్యేలా చూడటం, అందరికీ న్యాయం జరిగేలా పని చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

### ఏ ఎండకు ఆ గొడుగు

కేసీఆర్ ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకమని, మొన్నటివరకు కేంద్ర ప్రభుత్వాలను అద్భుతమంటూ కీర్తించిన నోటితోనే ఇప్పుడు కాంగ్రెస్ పాట పాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కమ్యూనిస్టులను తిట్టిన నోటితోనే ఇప్పుడు పొగుడుతున్నారని విమర్శించారు. ఎన్నికలకు పద్దెనిమిది నెలల ముందే కల్వకుంట్ల కుటుంబం రాజీనామా చేసేందుకు తొందరపడాల్సిన పనిలేదని, ఆ తర్వాత ఎలాగూ గవర్నర్‌కు రాజీనామా ఇవ్వక తప్పదని కిషన్‌రెడ్డి జోస్యం చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను, తలసరి ఆదాయాన్ని బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, సింగపూర్ దేశాలతో పోల్చడం కేసీఆర్ అవగాహనా రాహిత్యమని, ఏ ఆర్థికవేత్తకు కూడా అర్థం కాని రీతిలో ఎటువంటి ఆధారాలు లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. విదేశాల జీడీపీ గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి హైదరాబాద్, రంగారెడ్డిలో తలసరి ఆదాయమెంత? ఆసిఫాబాద్ కొమురంభీమ్ జిల్లాలో తలసరి ఆదాయమెంతో కూడా చెప్పాలన్నారు. అప్పులు చేసి కమిషన్లు కొట్టేసే ప్రభుత్వం కేంద్రంలో లేదని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానాలిచ్చారు.

---

## పెరిగిన అప్పులు

- ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కార్పొరేషన్లూ రుణాలు
- 2014లో రూ.75,577 కోట్లు
- 2022 నాటికి రూ.2,83,452 కోట్లు
- ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి జవాబు

**న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రుణాలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నల్గొండ ఎంపీ (కాంగ్రెస్) ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో గణాంకాలతో సహా పూర్తి వివరాలు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి రాష్ట్రం మొత్తం రుణభారం రూ.75,577 కోట్లుగా ఉండగా 2022 నాటికి అవి రూ.2,83,452 కోట్లకు చేరుకున్నాయని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న రుణాలతో పాటు ప్రభుత్వ రంగ బ్యాంకులు, సంస్థల నుంచి కూడా అదనంగా వేల కోట్ల మేర తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు రుణాలు చేస్తున్నాయని తెలిపారు. నాబార్డ్ నుండి రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నాబార్డ్ నుండి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.7,144 కోట్ల రుణాలు తీసుకుందని, వేర్‌హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రూ.85,227.94 కోట్లు తెలంగాణ ప్రభుత్వం, కార్పొరేషన్లు తీసుకున్నాయని వివరించారు.

అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ ఫండ్ కింద సుమారు రూ.1,007.10 కోట్లు తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ తీసుకుందని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ కింద నాబార్డ్ నుంచి తెలంగాణ ప్రభుత్వ కార్పొరేషన్లకు రూ.11,424.66 కోట్లు తీసుకుందని వివరించారు.

# లెక్క తేలుద్దాం!

- ఎక్కడకు రమ్మంటారో చెప్పండి
- ప్రగతిభవన్‌కా? ఫామ్‌హౌస్‌కా?
- గౌరవప్రదమైన భాషలో మాట్లాడతానంటేనే చర్చకు వస్తా
- సీఎం కేసీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే
- మోడీని తిట్టేందుకేనా అసెంబ్లీ?
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్



2 లో

# దేశ ఆర్థికస్థితిపై కేసీఆర్‌తో చర్చకు సిద్ధం

- సీఎం రాజీనామా లేఖతో వస్తారా..?
- ఎన్నికల సభలా రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**ఈనాడు, దిల్లీ:** దేశ ఆర్థిక పరిస్థితులు, స్థూల దేశీయోత్పత్తిపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చకు తాను సిద్ధమని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్, శాసనసభ ఎదురుగా ఉన్న అమరుల స్తూపం, ఫాంహౌస్, ప్రగతిభవన్ ఎక్కడైనా చర్చకు వస్తానని.. అక్కడకు ముఖ్యమంత్రి రాజీనామా లేఖతో వస్తారా అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి సోమవారం దిల్లీలో విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ తన అసత్యాలతో దేశ ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పరిధులు దాటి వివిధ దేశాల ఆర్థిక పరిస్థితులను విశ్లేషించిన కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, తన పాలన తీరుపై ఎందుకు చర్చించలేదో చెప్పాలని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ హయాంలో భారత్ స్థూల దేశీయోత్పత్తి, తయారీ రంగంలో అగ్రరాజ్యాలను అధిగమించిందన్నారు. కేసీఆర్ పొగుడుతున్న దేశాలు తమ జీడీపీని మించి అప్పులు చేశాయన్నారు. రాష్ట్రంలోనే హైదరాబాద్, రంగారెడ్డి, ఆసిఫాబాద్ కుమురం భీం జిల్లాల మధ్య తలసరి ఆదాయం తేడాలను సీఎం చెబితే బాగుండేదన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను కేసీఆర్‌పై పొగడ్తలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దూషణలు, పిట్ట కథలతో ఎన్నికల సభలా మార్చారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి రాజీనామాపై తొందర ఎందుకని, అసెంబ్లీ ఎన్నికలయ్యాక ఆయన దాన్ని రాజ్‌భవన్‌లో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు కోసమే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కేసీఆర్ పొగిడారని విమర్శించారు.



## చట్టంలో పెట్టినంత మాత్రాన అవుతుందా?

రాష్ట్రం విడిపోయినంత మాత్రాన నియోజకవర్గాల పునర్విభజన జరగాలనేది సబబు కాదని కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఉందని విలేకరులు ప్రస్తావించగా.. చట్టంలో పెట్టినంత మాత్రాన అవుతుందా అని ప్రశ్నించారు. భాజపా అధికారంలోకి రాకముందే.. చర్చ జరగకుండానే చట్టం చేశారని మంత్రి పేర్కొన్నారు.

## భారాస ప్లీనరీలా బడ్జెట్ సమావేశాలు: లక్ష్మణ్

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను భారాస ప్రభుత్వం తమ పార్టీ ప్లీనరీలా మార్చిందని భాజపా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. దిల్లీలోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్ సమావేశాల్లో భజన తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని, కాంగ్రెస్ రాసిచ్చిన స్క్రిప్టును తండ్రీకొడుకులు చదివారని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడానికి పోటీపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిస్కంలకు రూ.11 వేల కోట్ల అప్పున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపారన్నారు. సచివాలయానికి రాని ముఖ్యమంత్రికి రూ.కోట్ల ఖర్చుతో కొత్త సచివాలయం అవసరమా అని ఆయన ప్రశ్నించారు.

4PM సూర్య
www.suryaa.com

# 6 నెలల్లో కేసీఆర్
# రాజీనామా చేయాల్సిందే
## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ బడ్జెట్ సమావేశాలను సీఎం కేసీఆర్ తన పొలిటికల్ సమావేశాలుగా మార్చుకున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రాన్ని తిట్టేందుకే కేసీఆర్ అసెంబ్లీని వాడుకున్నారని మండి పడ్డారు. అసెంబ్లీలో డబుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, విద్యార్థుల సమస్యలు, గ్రామాల్లోని కేసీఆర్ బెల్టు షాపులు, ధరణి సమస్యలపై చర్చిస్తే బాగుండేదన్నారు. కానీ అసెంబ్లీ సమావేశాలు కేసీఆర్ ను పొగిడేందుకు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి బడ్జెట్ సమావేశాలా..? లేక మోడీపై విద్వేశ వ్యక్తం చేసే సమావేశాలా అని ప్రశ్నించారు.

**కేసీఆర్ సవాల్ ను స్వీకరిస్తున్నా..**

సీఎం కేసీఆర్ తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఒక్క మాట మాట్లాడలేదన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశ ఆర్థిక పరిస్థితులపై కేసీఆర్ కు అవగాహన లేదన్నారు. కేసీఆర్ దేశ ఆర్థిక పరిస్థితులతో పాటు..విదేశాల ఆర్థిక పరిస్థితులపై గుగూల్ లో సెర్చ్ చేయాలని సూచించారు. బంగ్లాదేశ్ , సింగపూర్, శ్రీలంక దేశాలతో పోల్చుతూ..దేశ ఆర్థిక పరిస్థితిపై తక్కువ చేసే ప్రయత్నం కేసీఆర్ చేశారని మండిపడ్డారు. దేశ ఆర్థిక పరిస్థితిపై చర్చించాలని కేసీఆర్ సవాల్ ను స్వీకరి స్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ ఎదురుగా అమరవీరుల స్థూపం, ప్రగతి భవన్, ఫాం హౌస్ లేదా ఎక్కడైనా దేశ ఆర్థిక పరిస్థితిపై కేసీఆర్ తో చర్చిం చేందుకు సిద్ధమన్నారు.

**ఎన్నికల్లో ఓడిన తర్వాత రాజీనామా చేయాల్సిందే..**

మాట్లాడితే రాజీనామాకు సిద్ధమంటూ కేసీఆర్ ప్రకటి స్తున్నారని..రాజీనామాకు అంత తొందరెందుకు అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక ఎలాగూ రాజీనామాను రాజ్ భవన్ లో ఇవ్వక తప్ప దన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల దోపిడి జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 60 వేలకోట్ల అప్పు ఉంటే ఇప్పుడు 5 లక్షల కోట్ల అప్పు ఉందన్నారు. కమీషన్ల కోసమే అప్పులు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో కేసీఆర్ చెప్పిన తిరుమల రాయుని పిట్టకథ కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వర్తి స్తుందని చురకలంటించారు.





# రండి.. చర్చిద్దాం!

## ప్రగతి భవన్‌లోనా? ఫామ్ హౌస్‌కా?

### మోడీని తిట్టేందుకే అసెంబ్లీని వాడుకున్న కెసిఆర్

### అప్పులు చేసి, కమిషన్ల పేరుతో రాష్ట్రాన్ని దుర్భరం చేస్తున్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** దేశ ఆర్థిక పరిస్థితుల గురించి, దేశ జీడిపి
సత్యాలు అర్ధరహితమైన వ్యాఖ్యలు చేస్తున్న కెసిఆర్ వాస్తవ పరిస్థితు
ంచేందుకు రావాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల
షన్‌రెడ్డి సవాల్ విసిరారు. అయితే సిఎం కెసిఆర్‌తో గౌరవ ప్రదమైన
మాట్లాడుతాను అంటే చర్చకు వస్తానన్నారు. సోమవారం ఢిల్లీలో
మీడియాతో మాట్లాడారు. ప్రెస్ క్లబ్ అయినా సరే అసెంబ్లీ ముందున్న
ం స్థూపమైన సరే, ప్రగతి భవన్‌లోనా, ఫామ్‌హౌస్‌లోనా కెసిఆర్‌తో
క్కడైనా తాను సిద్ధమన్నారు. సోమవారం ఢిల్లీలో విలేకరుల సమావే
ంద్ర మంత్రి మాట్లాడారు. అసెంబ్లీ కోసం కల్వకుంట్ల కుటుంబం ఏం
చెప్పుకోకుండా బిజెపిని, మోడిని తిట్టేందుకు వేదికగా ఒక పొలిటికల్
గా మార్చుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లడమే ఏకైన
గా మార్చుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లడమే ఏకైక
సమావేశాలు నిర్వహించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్
ల్వకుంట్ల కుటుంబానికి ప్రజల్లో ఆదరణ,తగ్గిపోవడం, బిజెపిని ప్రజలు
పటాన్ని కెసిఆర్‌తట్టుకోలేకపోతున్నారనే విషయం, ఆయన మాటల్లోనే
స్పృహ, నిర్వేదం ద్వారా స్పష్టంగా కనిపించాయన్నారు.

తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేసిన కెసిఆర్, శాసనసభలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామ చేయించకుండా తన పార్టీల్లోకి లాక్కున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌తో జతకట్టే ఆలోచనో ఉన్న ముఖ్యమంత్రి మన్మోహన్‌సింగ్ సర్కారును, ఇందిరాగాంధీ పాలనను పొగుడుతూ వ్యాఖ్యలు చేయడం ఇందుకు నిదర్శనం అన్నారు. యుపిఏ హయాంలో దేశం అవినీతి కోరల్లో చిక్కుకుపోతే ఆపాలనను ప్రశంసిస్తూ కెసిఆర్ మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. మన్మోహన్‌సింగ్ పాలనలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్ మోడి వచ్చిన తరువాత 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం కెసిఆర్‌కు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. కేసిఆర్ రాజీనామా చేస్తానని గతంలో ఎన్నో సార్లు చెప్పారని, ఇంకో ఆరేడు నెలలు ఆగితే ఆయన రాజీనామా చేసే పరిస్థితి తప్పకుండా వస్తుందన్నారు. కెసిఆర్ ఏ ఎండకు ఆ గొడుకు పట్టే రకమన్నారు. అందుకే మొన్నటి వరకు కేంద్ర పథకాలను అద్భుతమంటూ కీర్తించిన నోటితోనే ఈ రోజు కాంగ్రెస్ పాట పాడుతున్నారన్నారు. మొన్న వరకు కమ్యూనిస్టులను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి కెసిఆర్ ఇప్పుడు వారిని ఆహా, ఓహో అంటున్నారన్నారు.ఎన్నికలకు ఏడు, ఎనిమిది నెలల ముందే కల్వకుంట్ల కుటుంబం రాజీనామ చేసేందుకు తొందరపడాల్సిన పనిలేదని అన్నారు. ఆ

≫2

# రాజీనామాకు తొందరెందుకు?

- ఏడెనిమిది నెలల్లో ఎలాగూ చేయాల్సిందే
- సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు
- దేశ ఆర్థిక పరిస్థితిపై ఎక్కడైనా సరే చర్చకు సిద్ధమని సవాల్



**సాక్షి, న్యూఢిల్లీ:** రాజీనామా చేసేందుకు అంత తొందరెందుకని తెలంగాణ సీఎం కేసీఆర్‌ను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మరో ఏడెనిమిది నెలల్లో ఎన్నికల్లో ఓడిపోయాక ఎలాగూ గవర్నర్‌కు రాజీనామా సమర్పించక తప్పదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి, కల్వకుంట్ల కుటుంబానికి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడాన్ని, బీజేపీని ప్రజలు ఆదరిస్తుండటాన్ని కేసీఆర్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మాటల్లో నిరాశ, నిస్పృహ, నిర్వేదం స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక పరిస్థితుల గురించి, జీడీపీ గురించి అసత్యాలు, అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తున్న కేసీఆర్.. వాస్తవ పరిస్థితులపై చర్చించేందుకు ముందుకు రావాలని సవాల్

మిగతా 2వ పేజీలో ▶



# ఎక్కడికి రావాలో చెప్పండి

**అసెంబ్లీ సమావేశాలను పొలిటికల్ మీటింగ్‌గా మార్చారు**

**మోడీని తిట్టేందుకే ఏర్పాటు**

**మద్దతు కోసమే కాంగ్రెస్‌పై కేసీఆర్ పొగడ్తలు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్**

**దిశ, డైనమిక్ బ్యూరో:** ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ వేదికగా సీఎం అసత్యాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఢిల్లీలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగం నిరాశ, నిస్పృహలతో ఉందని, కేంద్రంపై బురద చల్లేందుకే అసెంబ్లీని ఉపయోగించుకున్నారని దుయ్యబట్టారు. దేశ ఆర్థిక పరిస్థితిపైన అవగాహన లేకుండా సీఎం మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ వేదికగా సీఎం తన బాధ్యతలను విస్మరించారని, తన పరిధి దాటి అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులను విశ్లేషించారన్నారు. కానీ తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి మాత్రం మాట్లాడలేదని ధ్వజమెత్తారు. ఇవి తెలంగాణ బడ్జెట్ సమావేశాలా? లేక ప్రధాన మంత్రి వ్యతిరేక సమావేశాలో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. గత బడ్జెట్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌కు దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్ర ప్రభుత్వ పని తీరుపై శాసనసభలో ఎందుకు చర్చించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన మండలిలో కాంగ్రెస్ లేకుండా చేసింది కేసీఆర్ కాదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ అవసరం ముఖ్యమంత్రికి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ మద్దతు కోసం అర్రులు చాస్తున్నారని, అందుకే సీఎం కాంగ్రెస్‌ను పొగడ్తలతో ముంచెత్తారన్నారు. అసెంబ్లీ మీటింగ్‌ను పొలిటికల్ మీటింగ్‌గా మార్చుకున్నారని విమర్శించారు. సభలో మంత్రులు కేసీఆర్ భజన చేయడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. 'దేశ ఆర్థిక పరిస్థితిపై కేసీఆర్‌కు సవాల్ చేస్తున్నా.. కేసీఆర్ ఎక్కడ చర్చకు రమ్మన్నా వస్తా.. ప్రెస్ క్లబ్‌కు రమ్మంటారా..? అమరవీరుల స్థూపం వద్దకా? లేక ప్రగతి భవన్‌కా..? లేదా మీ ఫాంహౌస్‌కు రమ్మంటారా..?' అని చాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం రాజీనామా చేస్తామని బెదిరిస్తోందని ఫైర్ అయ్యారు. మరో ఆరు నెలల్లో ప్రజలే మీతో రాజీనామా చేయిస్తారని ఇప్పుడే అంత తొందర దేనికని ప్రశ్నించారు.

## సీట్ల సంఖ్య పెంపు సరికాదు

**తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం విడిపోయినంత మాత్రాన డీలిమిటేషన్ చేయాలనడం సబబు కాదన్నారు. సోమవారం లోక్‌సభలో మాట్లాడిన కిషన్‌రెడ్డి. దేశమంతటా డీలిమిటేషన్ జరిగినప్పుడు జమ్మూకశ్మీర్‌లో జరగలేదని చెప్పారు. అందువల్లే ఇప్పుడు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినంత మాత్రాన డీలిమిటేషన్ చేయాలనేది సబబు కాదన్న ఆయన పునర్విభజన చట్టాల్లో పెట్టినంత మాత్రాన అవుతుందా? అని ప్రశ్నించారు. చట్టంలో చాలా పెట్టారని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగా అసెంబ్లీ స్థానాల పెంపు ఉంటుందని స్పష్టం చేశారు. కాగా పునర్విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలు పెంచాల్సి ఉంది. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ సీట్ల సంఖ్యను 153కు, ఏపీలో 175 నుంచి 225కి పెంచాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ విషయంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటికే కేంద్రానికి విజ్ఞప్తులు చేశారు. అయినప్పటికీ కేంద్రం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీట్ల పెంపుపై తాజాగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిగా మారాయి.**

# ప్రగతి భవన్‌కా.. ఫాంహౌస్‌కా?

## ఎక్కడికి రమ్మంటారు. దేశ ఆర్థిక పరిస్థితిపై చర్చిద్దాం రండి.. కేసీఆర్ రాజీనామా పత్రం పట్టుకుని వస్తారా..?

- ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని నిరూపిస్తా
- కేంద్రంపై బురదజల్లేందుకే అసెంబ్లీ భేటీలు
- మీలా కమీషన్ కొట్టే సర్కారు కేంద్రంలో లేదు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థిక పరిస్థితి, జీడీపీ గురించి అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ అసత్యాలు మాట్లాడారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి చెప్పినవన్నీ అబద్ధాలేనని తాను నిరూపిస్తానని, లేకపోతే రాజీనామా చేస్తానని అన్నారు. "కేసీఆర్ ఎక్కడ చర్చకు సిద్ధమో చెప్తే నేను వస్తా. ప్రెస్ క్లబ్‌లోనా..? అమరవీరుల స్థూపం వద్దనా..? ప్రగతి భవన్‌లోనా..? లేక మీ ఫాంహౌస్‌కు రమ్మంటారా..? రాజీనామా పేపర్ జేబులో పెట్టుకుని వస్తారా..?" అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఢిల్లీలోని తన నివాసంలో కిషన్‌రెడ్డి సోమవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం కోసం కల్వకుంట్ల కుటుంబం ఏం చేసిందో చెప్పుకోకుండా.. బీజేపీని, మోదీని తిట్టేందుకు వేదికగా.. పొలిటికల్ సమావేశంలా అసెంబ్లీని మార్చుకున్నారని విమర్శించారు. కేంద్రంపై బురదజల్లడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించారని మండిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడిన ముఖ్యమంత్రి.. దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కుటుంబ పాలన, ధరణి, నిరుద్యోగ భృతి, దళిత గిరిజనులకు మూడు ఎకరాల భూమి, విద్యార్థుల సమస్యలు, కేసీఆర్ బెల్టు షాపులపై ఎందుకు చర్చ జరగలేదని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి, కల్వకుంట్ల కుటుంబానికి ప్రజాదరణ తగ్గిపోవడం.. బీజేపీని జనం ఆదరిస్తుండటాన్ని కేసీఆర్ తట్టుకోలేకపోతున్నారనే విషయం.. ఆయన మాటల్లోని నిరాశ, నిస్పృహ, నిర్వేదం ద్వారా స్పష్టంగా కనిపించిందని కిషన్‌రెడ్డి అన్నారు. శాసన సభలో చెప్పిన తిరుమలరాయుడి పిట్టకథ కేసీఆర్‌కే వర్తిస్తుందని అన్నారు. నిన్నమొన్నటి వరకు కమ్యూనిస్టు పార్టీలను తిట్టిన కేసీఆర్.. వారికి ఉన్న ఒకే ఒక్క ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుని వారితో జతకట్టారని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం, మజ్లిస్ పార్టీ బ్రదర్స్.. ఒకరినొకరు పొగుడుకుంటూ ఉంటారని అన్నారు. శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేసిన కేసీఆర్.. శాసనసభలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించకుండా తన పార్టీలోకి లాక్కున్నారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌తో జతకట్టే ఆలోచనలో ఉన్నారని.. మన్మోహన్ సింగ్ సర్కారును, ఇందిరాగాంధీ పాలనను పొగుడుతూ వ్యాఖ్యలు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేసీఆర్ ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకమని, అందుకే మొన్నటి వరకు కేంద్ర పథకాలు అద్భుతమంటూ కీర్తించిన నోటితోనే.. ఇవాళ కాంగ్రెస్ పాట పాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నట్లుగా.. అప్పులు చేసి కమీషన్లు కొట్టేసే ప్రభుత్వం కేంద్రంలో లేదన్నారు. కేంద్ర మంత్రిగా రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోరుతూ ఉత్తరాలు రాస్తే.. ఐదేళ్లుగా ఒక్కదానికి కూడా జవాబు ఇవ్వని సీఎంకు తనను విమర్శించే నైతిక హక్కు ఉందా..? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.



### రాజ్యాంగం ప్రకారమే నియోజకవర్గాల విభజన..?

జమ్మూకశ్మీర్‌లో ఇన్నాళ్లూ ఆర్టికల్ 370ని అడ్డంపెట్టుకుని జిన్నా రాజ్యాంగాన్ని అమలుచేశారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని తొలగించి అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తోందన్నారు. దేశమంతా నియోజకవర్గాల పునర్విభజన జరిగినపుడు, జమ్మూకశ్మీర్‌లో జరగలేదని.. అందుకే ప్రస్తుతం అక్కడ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతోందని వెల్లడించారు. రాష్ట్రం విడిపోయినంత మాత్రాన తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన జరగాలనేది సరిగా లేదనే విషయం అందరికీ అర్థమవుతోందన్నారు. ఎప్పుడెప్పుడు పునర్విభజన జరగాలన్నది రాజ్యాంగంలో ఉందని చెప్పారు.

# రాజీనామాకు తొందరెందుకు?

▶ మొదటి పేజీ తరువాయి

విసిరారు. అయితే గౌరవప్రదమైన భాషలో మాట్లాడతానంటేనే తాను చర్చకు వస్తానని అన్నారు. చర్చల కోసం ప్రెస్‌క్లబ్ అయినా, అసెంబ్లీ ముందున్న అమరవీరుల స్తూపమైనా సరే తాను సిద్ధమేనని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

**కేంద్రంపై బురద జల్లడమే ఏకైక టార్గెట్**

'రాష్ట్రం కోసం కల్వకుంట్ల కుటుంబం ఏం చేసిందో చెప్పుకోకుండా.. బీజేపీని, మోదీని తిట్టేందుకు వేదికగా, ఒక పొలిటికల్ సమావేశంగా అసెంబ్లీని మార్చుకున్నారు. కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లడమే ఏకైక టార్గెట్‌గా సమావేశాలు నిర్వహించారు. కేసీఆర్ ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం. మొన్నటి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అద్భుతమంటూ కీర్తించిన నోటితోనే.. ఇవాళ కాంగ్రెస్ పాట పాడుతున్నారు. మొన్నటి వరకు కమ్యూనిస్టులను తిట్టిన తిట్టు తిట్టని కేసీఆర్, ఇప్పుడు వారిని ఆహా.. ఓహో అంటూ పొగుడుతున్నారు. కేసీఆర్ జతకట్టని పార్టీ ఏదైనా ఉందా..?' అంటూ కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్‌తో జట్టు కట్టే ఆలోచనలో..**

'తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేసిన కేసీఆర్.. శాసనసభలోనూ ఆ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించకుండా తన పార్టీలోకి లాక్కున్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్‌తో జతకట్టే ఆలోచనలో సీఎం కేసీఆర్ ఉన్నారు. మన్మోహన్ సింగ్ సర్కారును, ఇందిరాగాంధీ పాలనను పొగుడుతూ అసెంబ్లీలో వ్యాఖ్యలు చేయడం ఇందుకు నిదర్శనం. యూపీఏ హయాంలో దేశం అవినీతి కోరల్లో చిక్కుకుపోతే.. ఆ పాలనను ప్రశంసిస్తూ కేసీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం. ఆర్థిక వృద్ధిరేటు, తలసరి ఆదాయంపై కూడా పచ్చి అబద్ధాలు మాట్లాడారు. భారత్‌ను బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, సింగపూర్ దేశాలతో పోల్చడం కేసీఆర్‌కు ఉన్న అవగాహనా రాహిత్యాన్ని బయటపెట్టింది. ఏ ఆర్థికవేత్తకు కూడా అర్థంకాని రీతిలో, ఎటువంటి ఆధారాలు లేకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై పచ్చి అబద్ధాలు మాట్లాడారు. దేశాన్ని బద్నామ్ చేసేందుకు కేసీఆర్ చేస్తున్న ప్రయత్నం ప్రజలకు అర్థమవుతోంది..' అని కిషన్‌రెడ్డి చెప్పారు. 'హైదరాబాద్, రంగారెడ్డిలో తలసరి ఆదాయం ఎంత? ఆసిఫాబాద్ కొమురం భీమ్ జిల్లాలో ఎంత?' అనే విషయాన్ని కూడా సీఎం చెబితే ప్రజలు స్వాగతిస్తారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నట్లుగా అప్పులు చేసి కమీషన్లు కొట్టేసే ప్రభుత్వం కేంద్రంలో లేదని అన్నారు. తెలంగాణలో అప్పులు, కమీషన్ల పేరుతో వేలకోట్ల రూపాయల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు.